www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 29 నవంబర్ 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

విద్యా శాఖ అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండల మానవ వనరుల కేంద్రంలో గురువారం మండల విద్యాశాఖాధికారి రమణ శ్రీ అధ్యక్షతన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యాశాఖ అమలు చేస్తున్న పలు పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 7న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశాలకు ప్రోటోకాల్ పాటించాలన్నారు. ప్రజా ప్రతినిధులను, పాఠశాలల యాజమాన్య కమిటీ ఛైర్మన్ సమక్షంలో విజయవంతంగా నిర్వహించేలా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సాధిస్తున్న ప్రగతి, భవిష్యత్తులో మెరుగైన ప్రగతిని సాధించేందుకు అమలు చేయనున్న ప్రణాళికను రూపొందించాలన్నారు. తల్లిదండ్రులు, యాజమాన్య కమిటీలు సంయుక్తంగా ఆమోదించే విధంగా చర్చలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమీక్షలో ఎంఇఒ-2 ఉదయభాస్కర్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేరుకున్న గ్రంథాలయాల సెస్

- రూ.43 కోట్ల పైనే బకాయిలు
- ఏళ్ల తరబడి పెండింగులో సెస్
- పాఠకులకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న గ్రంథాలయాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. సిబ్బంది కొరతతో పాటు ప్రధానంగా స్థానిక సంస్థల నుంచి సెస్ వసూలు సమస్య తీవ్రంగా వేధిస్తోంది. మొండి బకాయిలు పేరుకుపోయిన కారణంగా సిబ్బందికి తలనొప్పిగా మారింది.

జిల్లా కేంద్రం కాకినాడలో ఒక కేంద్ర గ్రంథాలయంతో పాటు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా 102 శాఖా గ్రంథాలయాలు, 14 గ్రామీణ గ్రంథాలయాలు, 145 పుస్తక నిక్షిప్త కేంద్రాల ద్వారా పాఠకులకు సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం వీటిలో సుమారు 14,54,930 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో వసతి సమస్యలతో కాకినాడలోని శ్రీనగర్ శాఖా గ్రంథాలయం, జగన్నాథపురం బాలల గ్రంథాలయం మూతపడ్డాయి. దీంతో మొత్తం 36 గ్రంథాలయాలకు గాను 34 గ్రంథాలయాలు పని చేస్తున్నాయి. అదనంగా 2 గ్రామ గ్రంథాలయాలు, 53 బుక్ డిపాజిట్ కేంద్రాలు పని చేస్తున్నాయి. ప్రతి రోజూ కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి సుమారు 200 మంది, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా మిగతా గ్రంథాలయ శాఖలకు దాదాపు 10 వేల మంది వరకూ పాఠకులు వస్తుంటారని అంచనా. 89,987 మంది డిపాజిట్ చేసిన సభ్యులున్నారు. ఏడాదికి 30 నుంచి 33 లక్షల మంది పాఠకులు గ్రంథాలయాలకు హాజరవుతున్నారు.

గుదిబండగా మారిన బకాయిలు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో కాకినాడ, రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలతో పాటు జిల్లాలోని పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీల నుంచి 2007 నుంచి 2023 వరకూ రూ.78,36,20,223 డిమాండ్ ఉండగా ఇప్పటి వరకూ రూ.39,70,53,915 వసూలు కాగా రూ.38,65,66,308 వసూలు కావాల్సి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.9,48,76,463 డిమాండ్‌కు గాను రూ.4,20,52,149 వసూలు కాగా రూ.5,28,24,314 బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఇందులో 2007 నుంచి ఇప్పటి వరకూ రాజమహేంద్రవరం, కాకినాడ నగర పాలక సంస్థల నుంచి రూ.25,49,41,526 బకాయి రావాల్సి ఉంది. అన్ని మున్సిపాలిటీల నుంచి రూ.2,38,47,626, పంచాయతీల నుంచి సుమారు రూ.1,60,60,1,470 బకాయిలు రావాలి. ఇలా ఏళ్ల తరబడి బకాయిలు పేరుకుపోవడంతో గ్రంథాలయాల నిర్వహణ కష్టంగా మారిందని గ్రంథాలయ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులు

సిబ్బంది కొరతతో ఇబ్బందులు

ఏళ్ల తరబడి ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదు. దీంతో ఎన్నో గ్రంథాలయాల అభివృద్ధి కుంటు పడుతోంది. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో మంజూరు పోస్టులు 204 వరకూ ఉన్నాయి. వీటిల్లో 62 మంది మాత్రమే శాశ్వత ఉద్యోగులుగా పని చేస్తున్నారు. 142 ఖాళీలున్నాయి. ఔట్ సోర్సింగ్ ద్వారా 37 మంది విధులు నిర్వహిస్తున్నారు. 56 మంది అదనపు సిబ్బందికి గాను ఆరుగురు పని చేస్తుండగా ఇంకా 50 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

కనీస సదుపాయాలు కరువు

పలు గ్రంథాలయాల్లో సదుపాయాల లేమితో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేకచోట్ల మరుగుదొడ్లు, తాగునీటి సమస్య ఉంది. విద్యార్థులు, నిరుద్యోగులు కోరుకున్న విధంగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేవు. పలు భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉండడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీని మరమ్మతుల కోసం ఇంజనీరింగ్ విభాగం రూ.1.20 కోట్లు అంచనా వేసినా నిధుల లేమితో సమస్య పరిష్కారం కావడం లేదు. సెస్ బకాయిలు వసూలు కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పాత భవనంలోనే గ్రంథాలయ నిర్వాహణ జరుగుతోంది. కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల నుంచి పెండింగ్‌లో ఉన్న లైబ్రరీ సెస్ చెల్లింపులను అధికారులు విడుదల చేస్తే అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

తుపాను హెచ్చరికలతో రైతులు అప్రమత్తం

ప్రజాశక్తి - రామచంద్రపురం

తుపాను నేపథ్యంలో వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రైతులు అప్రమత్తమయ్యారు. పల్లపు ప్రాంతాల్లోని ధాన్యాన్ని మెరక ప్రాంతాలకు తరలించారు. ఆదేవిధంగా ధాన్యాన్ని పూర్తిగా బరకాలతో కప్పి రక్షణ చర్యలు చేపట్టారు. 90 శాతంపైగా తొలకరి వరి కోతలు పూర్తయ్యాయి. మరోవైపు ఆరబెట్టుకున్న ధాన్యాన్ని భారీ ఎత్తున ట్రాక్టర్లపై మిల్లర్లకు తరలిస్తున్నారు. కె.గంగవరం మండలంలో 15 వేల ఎకరాల్లో వరి పంట సాగు అవ్వగా 14 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. అదేవిధంగా రామచంద్రపురం మండలంలో 17 ఎకరాల్లో వరి పంట పండిస్తుండగా సుమారు 15 వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. ఇప్పటికే 40 శాతం ధాన్యం రైస్ మిల్లులకు ఎగుమతి కాగా మిగిలిన ధాన్యం కల్లాల్లో ఉంది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అధిక శాతం ధాన్యాన్ని వారం రోజులుగా మిల్లులకు పెద్ద ఎత్తున తరలిస్తుండగా. మిగిలిన ధాన్యాన్ని ఎత్తు ప్రదేశాలకు తరలించి రైతులు బరకాల కప్పి రక్షణ చర్యలు చేపట్టారు.

వెంకటాయపాలెం వద్ద ధాన్యాన్ని ఒబ్బిడి చేస్తున్న రైతులు

ఇప్పటికే వ్యవసాయ అధికారులు పంటను రక్షించుకునేందుకు రైతులకు పలు మార్గదర్శకాలను సూచించారు. వారం రోజులు ముందుగానే తుపాను హెచ్చరికలు వెలువడిన నేపథ్యంలో ఈసారి రైతులు త్వరితంగా పంట రక్షణ చర్యలు చేపట్టారు. హార్వెస్టర్ సహాయంతో రాత్రి సమయంలో రైతులు వరి కోతలు పూర్తిచేసి ధాన్యాన్ని ఒడ్డుకు తెచ్చుకున్నారు. తుఫాను భారీ వర్షాలు నేపథ్యంలో రైతులు ఇప్పటికే పంటను రక్షించుకోవడంతో ఈ తుఫానుకు అధిక పట్టనష్టం జరిగే అవకాశం లేదని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

కోతలు వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

వాతావరణంలో సంభవించిన మార్పులు దృష్ట్యా రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని అమలాపురం ఆర్‌డిఒ మాధవి అన్నారు. తుపాను కారణంగా వాతా వరణంలో మార్పులు రావడంతో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. గురువారం ఆమె మండలంలో పల్లంకూరు పంచాయతీ పరిధిలో రైతులతో మాట్లాడారు. కోసిన వరి పంటను జాగ్రత్త పరుచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు కూడా పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారానే అమ్మకాలు సాగించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుధీర్ కుమార్, ఎంపిడిఒ వెంకటాచలం, వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **రావులపాలెం:** తుపాను వాతావరణ హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ ఇ.మహేశ్వరరావు అన్నారు. మండలపరిధి లో గల ఈతకోట, పొడగట్లపల్లి, గోపాపురం గ్రామాల్లో ఎంపిడిఒ పర్యటించి వరి రైతులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

అంబాజీపేట: చిరతపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్తపేట ఆర్‌డిఒ పి.శేఖర్ గురువారం సందర్శించారు.సంబంధిత రిజిస్టర్ తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. తుఫాను హెచ్చరికలు కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పల్లపు ప్రాంతాలలో ఉన్న వరి పంటలను మెరకు ప్రాంతాలకు తరలించి టర్పాలిన్‌లు కప్పి భద్రపరుచుకోవాలని సూచించారు. మండల పరిధిలో 3,008 ఎకరాలకు 532 ఎకరాల్లో కోతలు పూర్తి అయ్యాయని ఎఒ సిహెచ్‌డి. విజయకుమార్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని 17 శాతం కన్నా తక్కువగా తేమశాతం ఉన్న ధాన్యాన్ని మిల్లులకు చేరవేయాలని తహశీల్దార్ జె.వెంకటేశ్వరి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోట బేబీ రాణి, వైస్ ఎంపిపి నేతలు నాగరాజు, విఆర్‌ఒలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి: సిఐ

ప్రజాశక్తి - రాజోలు

మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని రాజోలు సిఐ నరేష్ కుమార్ అన్నారు. గురువారం పొన్నమండ గ్రామంలో యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. విద్యార్థులు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్ఐ రాజేష్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల బేబీకుమారి, స్థానిక మహిళలు, యువత పాల్గొన్నారు.

అవగాహనా సదస్సులో పాల్గొన్న సిఐ, ఎస్ఐ తదితరులు

బహుమతులు అందజేస్తున్న పార్వతికుమార్

ఘనంగా కెవికె.రాజు జయంతి

ప్రజాశక్తి - రావులపాలెం

ఈతకోట నాగార్జున అగ్రికమ్ లిమిటెడ్ కంపెనీలో గురువారం హెచ్‌పిడి హెడ్ సుభాకర్ అధ్యక్షతన ఎన్‌ఎసిఎల్ వ్యవస్థాపకులు కెవికె.రాజు 97వ జయంతి ఘనంగా నిర్వహించారు. ప్లాంట్ హెడ్ బి.పార్వతి కుమార్ పాల్గొని మాట్లాడుతూ సేవాభావంతో పరిశ్రమలు నెలకొల్పి వేలాది కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి కెవికె.రాజు అని అన్నారు. తొలుత కెవికె.రాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పరిశ్రమ ఆధ్వర్యంలో కార్మికులకు నిర్వహించిన పలు ఆటల పోటీల్లో విజేతలు బహుమతులు, అలాగే ఈతకోట, గంటి, పలివెల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు, విద్యలో ఉత్తమ శ్రేణిలో ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెటీరియల్ హెడ్ ఎస్.శ్రీనివాసరాజు, క్యూసీ హెడ్ కె.మూర్తి, ఫైనాన్స్ హెడ్ వి.సత్యనారాయణ, మైంటనెన్స్ హెడ్ ఎ.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా గెలిపించాలి

పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ, నల్లజర్ల

డిసెంబర్ 5న జరుగనున్న తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటును తనకు వేసి గెలిపించాలని పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను శాసనమండలికి పంపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపక, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతానని, ప్రజాసంఘాల ఉద్యమాల వాణిని మండలిలో వినిపిస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చరిత్రలో పిడిఎఫ్ ఎంఎల్‌సిల వారసుడిగా నిజాయితీగా, అభ్యుదయ విలువలకు కట్టుబడి, చిత్తశుద్ధి గా ప్రజాపక్షం వహిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవిచక్రవర్తి, జిల్లా అధ్యక్షులు కెవివి.నగేష్, అసోసియేట్ అధ్యక్షులు బి.నాగమణి, వివి.రమణ పాల్గొన్నారు.

కె.గంగవరంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపి మూర్తి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలంలోని దూబచర్ల, నల్లజర్ల, అనంతపల్లి ఉన్నత పాఠశాలలను ఆయన గురుఆరం సందర్శించారు. షేక్ షాబ్జీ ఆశయ సాధనకు కట్టుబడి పని చేస్తూ ఉపాధ్యాయ సమస్యలపై రాజీ లేని పోరాటం కొనసాగిస్తానన్నారు. ఉపాధ్యాయ శిక్షణా తరగతులు ఉపే విధంగానూ ఉపయోగపడకపోగా వారి ప్రాణాలను హరిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా ఉన్న ఈ శిక్షణా తరగతులను రద్దు చేసి ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో, లేదా మరొక విధంగా శిక్షణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, కార్యదర్శి సిహెచ్‌ఎస్ఎస్.మనోహర్ కుమార్, మండల అధ్యక్షుడు ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్. జిల్లా మాజీ కార్యదర్శి ఐవి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ సమావేశంలో మాట్లాడుతున్న గోపి మూర్తి

ఎంఎల్‌సి ఐవి ఎన్నికల ప్రచారం

కె.గంగవరం: పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపిమూర్తి గెలిపించాలని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కె.గంగవరం మండలంలో ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శిం చారు. గోపి మూర్తి విజయానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎం.ప్రదీప్, డి.శ్రీనివాసు, బి.గోపాలకృష్ణ పి.గుణవంతుడు, ఇన్చార్జి హెచ్‌ఎం పివి.బ్రహ్మ నందం తదితరులు పాల్గొన్నారు.

పునరుద్ధరించిన విద్యుత్ స్తంభం

ఒరిగిన విద్యుత్ స్తంభం పునరుద్ధరణ

'ప్రజాశక్తి' వార్త స్పందన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని కట్టుంగ గ్రామం నుంచి నార్కెడిమిల్లి వెళ్లే ఆర్అండ్‌బి రహదారి చెంతనే ఉన్న పంట పొలంలోకి ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని విద్యుత్ శాఖ అధికారులు గురువారం పునరుద్ధరించారు. కొబ్బరి చెట్టు కట్టిన విద్యుత్ వైర్లను స్తంభానికి అమర్చారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభం ఆందోళనలో రైతులు అనే శీర్షిక ఈ నెల 25న 'ప్రజాశక్తి' లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. పంట పొలాల్లో ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేశారు

జనాభాకు అనుగుణంగా పట్టణ ప్రణాళిక

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ (పట్టణ ప్రణాళిక) నమూనా ను రూపొందించినట్లు నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ పేర్కొన్నారు. నగర పంచాయతీ భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా, పుర ప్రజల సౌకర్యార్థం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ 2041 నమూనాను గురువారం అమలాపురం అర్బన్ డవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ కు అందజేసినట్లు తెలిపారు. ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ద్వారా నగర వాసుల బిల్డింగ్ ప్లాన్, లేఔట్ అనుమతులు సులభరీతిన మంజూరు చేయడమే కాకుండా, నిర్మితమయ్యే నివాసిత, వాణిజ్య మరియు పరిశ్రమల అనుమతులు మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్ధారణ చేసి, పట్టణ ప్రణాళిక సిబ్బంది సమగ్ర సర్వే చేసి తుది ఆమోదం మేరకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు. మాస్టర్ ప్లాన్ నమూనాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రాఫ్ట్ నమూనాను ఆవిష్కరిస్తున్న నగర పంచాయతీ కమిషనర్

176 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని అంగర పిహెచ్‌సి ఆవరణలో బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ నూతన బ్లాక్‌లో ఎపి ఎన్‌జిఒస్ అసోసియేషన్ మండపేట యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం 176 మందికి పరీక్షలు నిర్వహించారు. రాజ మహేంద్రవరానికి చెందిన డాక్టర్ శ్రీలేఖ, సాయి రాం డెంటల్ హాస్పిటల్ ఇంప్లాట్ సెంటర్‌కు చెందిన డాక్టర్ ఎస్.విజయ, అగర్వాల్ కంటి ఆసుపత్రికి చెందిన డాక్టర్ రఘు, హీలియస్ ఆర్థో ఒబ్జిస్ట్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ యశ్వంత్, పల్స్ కార్డియాక్ ఆసుపత్రికి చెందిన వైద్యాధికారులు రోగులకు వైద్య పరీక్షలు చేసి చికిత్సను అందించారు. ఈ శిబిరంలో అవసరమైన వారికి ఇసిజి తదితర వైద్య సేవలు అందజేశారు . ఎంపిడిఒ కె.రత్నకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో అంగర పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ రత్నకుమారి, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి రామారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

ఆలయంలో టిటిడి ఛైర్మన్, కుటుంబసభ్యులు

వెంకన్న సన్నిధిలో టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని గురువారం టిటిడి ఛైర్మన్ బిఆర్.నాయుడు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయనకు ఆలయ డిసి నల్లం చక్రధరరావు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి దర్శనం చేయించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అలాగే కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు స్వామివారిని దర్శించుకున్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం దాత విరాళం అందజేశారు. రాజ మహేంద్రవరానికి చెందిన గంగిన వెంకట సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు రూ.1లక్షా116 ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర రావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం చేయించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు

కార్టూ'నిజం'



ఫూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

ద్రాక్షారామలో పూలే దంపతుల విగ్రహాల వద్ద నాయకుల నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రామచంద్రపురం: మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని మైనార్టీ బిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. ద్రాక్షారామంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. మసీదు సెంటర్‌లో ఉన్న పూలే దంపతులు విగ్రహాలకు ప్రజా సంఘాలు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, కొత్తపల్లి దుర్గా ప్రసాద్, కోసనా కామేశ్వరరావు, నేదునూరి సూరిబాబు, మేడిశెట్టి శ్రీనివాస్, గారోజు సూరిబాబు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ నూతన పార్లమెంటు ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని, రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో పూలే స్మృతి వనం ఏర్పాటు చేయాలని, పూలే జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిళ్ళకుర్తి స్వామి, కణితి రాంబాబు, ఎస్.సాయిబాబు, వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** : నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణలో బిఎస్ఐ జనరల్ సెక్రెటరీ శరత్ అధ్యక్షతన పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మా పూలే మరియు అంబేద్కర్ చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ, ఎం.ఆశీర్వాదం, అడ్వకేట్ వడ్డీ నాగేశ్వర రావు, జనిపల్లి సత్యనారాయణ, సఖిలే పద్వీరాజ్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** స్థానిక పెద్ద కాలువ వంతెన వద్ద ఉన్న జ్యోతిరావు పూలే, అలాగే పట్టణంలో వాణిమహల్ జంక్షన్ వద్ద వున్న పూలే విగ్రహాలకు మండపేట పట్టణ జాతీయ బిసి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాతీయ బిసి సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోన సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మలువలస గణపతి, జిల్లా గౌరవ అధ్యక్షులు పెంకె గంగాధరరావు, మండపేట నియోజకవర్గ అధ్యక్షులు విన్నకోట రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** పూలే వర్ధంతిని పురస్కరించుకొని వాడపాలెం గ్రామంలోని కార్యాలయం వద్ద పూలే చిత్ర పటానికి ఎంఎల్ఎ బండారు సత్యా నందరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్య క్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** పూలే వర్ధంతి సందర్భంగా ఉప్పలగుప్తంలో పూలే విగ్రహానికి శెట్టిబలిజ సంఘం మండల అధ్యక్షులు విత్తనాల సత్యనారాయణ, నాయకులు గుత్తుల నాగేశ్వరరావు, గుత్తుల శ్రీను, యనమదల పల్లం రాజు, చప్పిడి దుర్గారావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చప్పిడి నాగేశ్వరరావు, గుత్తుల బాబ్జి, వాసంశెట్టి శ్రీనివాసరావు, చప్పిడి కిరణ్, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పూలే చిత్రపటం వద్ద కొత్తపేట ఎంఎల్ఎ బండారు, నాయకుల నివాళి

నేరాలు ఘోరాలు

8 మంది మద్యం, సారా విక్రేతల బైండోవర్

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న 8 మందిని బైండోవర్ చేసినట్లు దేవరపల్లి ఎక్సైజ్ సిఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. బెల్ట్ షాపుల ద్వారా మద్యం, సారా అమ్మకాలు నిర్వహిస్తున్న 8 మందిపై కేసు నమోదు చేసి తహశీల్దారు కె.అజయ్ బాబు ముందు బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ ఎశ్రీనివాస్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఆరు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - అయినవిల్లి

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించడంతో ఆరు తాటాకిళు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో ఆరు కుటుంబాలు వారు నిరాశ్రయులయ్యారు. ఈ ఘటన మండలంలోని చింతనలంక గ్రామం జంబాలవపేటలో గురువారం చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొన్ని రోజులగా చింతనలంక గ్రామంలోని జంభావపేటలో తాటకిళ్లకు అనుకోని ఉన్న విద్యుత్ స్తంభం పక్క ఒరిగిందని తెలిపారు. దీనిపై ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని దీని వల్లే షార్ట్ సర్క్యూటై తాటాకిళ్లకు మంటలు వ్యాపించాయన్నారు. అయితే అగ్నిమాపక సిబ్బంది మంటల ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఈదురు గాలులతో మంటలు అధికంగా వ్యాపించాయని సుమారు రూ.25 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని తహశీల్దార్ నాగలక్ష్మమ్మ పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడారు .

3,400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం, రౌతులపూడి

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బొౖరంపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రౌతులపూడి మండలంలోని ఎస్.పైడిపాలలో సారాబటీలపై తుని ఎక్సైజ్ ఎస్ఐ శాస్త్రి, సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 2800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. సారా తయారు చేసినా విక్రయించినా చర్యలు తప్పవన్నారు.

కొట్లాటలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

అతి సమస్యాత్మకమైన తీరప్రాంత మత్స్యకార గ్రామం పల్లంలో కొట్లాట జరిగింది. ఈ కొట్లాటలో మల్లాడి కొండరాజు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కొట్లాట మద్యం మత్తులో జరిగి ఉండవచ్చని అంచనా. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని స్థానిక ఎస్ఐ అవినాష్ హెచ్చరిస్తున్నారు. గ్రామంలోని ప్రజలు రెండురోజుల క్రితం అన్నవరం పాదయాత్రకు వెళ్లారు. ఇటువంటి సమయంలో కొట్లాట జరిగి ఒక వ్యక్తికి గాయాలు కావడంతో స్థానికులు అయోమయానికి గురయ్యారు.

ఓడలరేవులో టిడిపి సభ్యత్వాల నమోదు

ప్రజాశక్తి - అల్లవరం

ఓడలరేవు గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు విష్ణుమూర్తి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సంద్భంగా విష్ణుమూర్తి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలతో ద్వారా నమోదు జరుగుతుందని, సుమారుగా 1100 సభ్యత్వాలతో ముందుజంలో ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాతి లెనిన్ బాబు, రామకష్ణ, పెచ్చేటి రామకష్ణ, కలిగితి ఏసురత్నం, రాము, పెచ్చేటి వెంకటేశ్వర్ రావు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఎంపీలకు డిప్యూటీ సిఎం పవన్ విందు

ప్రజాశక్తి - అమలాపురం

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీలో కూటమి నాయకులకు గురువారం విందు ఏర్పాటుచేశారు. ఈ విందులో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, గిరిరాజ్ కిషోర్, అనురాగ్ ఠాకూర్, రాజీవ్ ప్రతాప్ రూఢీలతో పాటు ఎపికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి ఎంపీలతో పాటు తెలంగాణ బిజెపి ఎంపీలు హాజరయ్యారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఉప ముఖ్య మంత్రికి నియోజకవర్గ పరిస్థితులు వివరించానన్నారు.

రామ్మూర్తి నాయుడు దశ దిన కర్మకు హాజరైన అమలాపురం ఎంఎల్ఎ

ప్రజాశక్తి - అమలాపురం

నారా వారి పల్లెలో సిఎం నారా చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు దశ దిన కర్మకు అమలాపురం నియోజకవర్గం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు గురువారం హాజరయ్యారు . ఈ సంబర్భంగా సిఎం చంద్రబాబును ఇద్దరు నేతలు కలసి సానుభూతి తెలిపారు..

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గోపాలవరం

ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు గోపాలపురం ఇన్‌ఛార్జి తహశీల్దార్ కె.అజయ్‌బాబు తెలిపారు. ఎన్నికలు డిసెంబర్ 5న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో గోపాల పురం, దేవర పల్లి, నల్లజర్ల మండలాలకు సబంధిచిన వివరాలను ఆయన వెల్లడించారు. నాలుగో తేదీన ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సులను, ఎన్నికల సిబ్బందిని రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఆయా ఎన్నికల కేంద్రాలకు తరలించామన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

క్రీడా స్ఫూర్తితో రాష్ట్రం యొక్క కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసే విధంగా క్రీడా పోటీల లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ విద్యార్థులకు పిలుపుని చ్చారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల నందు అంతర్ జిల్లాల స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 క్రీడా పోటీలను జాతీయ జెండాను ఆవిష్కరించి క్రికెట్ ఆడి క్రీడా పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ద్వారా పొందిన ప్రావీణ్యాన్ని, ప్రదర్శించి పోటీలలో గెల వాలని సూచించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ ఏ జిల్లా నుంచి వచ్చారు గతంలో ఏయే క్రీడల పట్ల గత అనుభవాలను గడించింది మరియు క్రీడా నైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పోటీ తత్వాన్ని అలవర్చుకుని క్రీడల్లో ముందంజలో నిలవాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలుస్తూ జాతీయ స్థాయిలో కూడా రాష్ట్రానికి పేరు ప్రఖ్యా తలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కుడిపూడి సూర్య నారాయణరావు, డిఇఒ షేక్ సలీం బాషా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు పిఎస్ సురేష్ కుమార్ విద్యాశాఖ అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు, కోచులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల సర్వే, భూ సమస్యలపై సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ గురువారం 26 జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే, భూ సమస్యలపై సమీక్షిం చారు ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిశ్రమల పురోగతి,.సూక్ష్మచిన్న, మధ్య తరహా పరి శ్రమల రంగం ద్వారా పెట్టుబడులను రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. వాటి ఆధా రంగా ఉపాధి అవ కాశాలను కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఎంఎస్ఎంఇల వృద్ధిని వేగవంతం చేయడం ద్వారా వాటి ఉత్పత్తు లను బ్రాండింగ్ చేసి అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు ఈ విధానం తోడ్పడుతుం దని ప్రభుత్వం భావిస్తోం దన్నారు. యూనిట్ స్థాయిలో పారిశ్రా మిక అభివద్ధి, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, యూనిట్లు ఏర్పా టు ద్వారాఎక్కువ ఉద్యో గాలు కల్పించే కంపె నీలకు అదనంగా ప్రోత్సాహ కాలు ఇస్తారన్నారు. ఒక కుటుంబం. ఒక పారిశ్రామి వేత్త అనే నినాదంతో జిల్లా సమగ్రాభివృద్ధి సాధనకు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలకు ఉపక్ర మించిం దన్నారు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఎన్ని ఉన్నా యో అనే పక్కా వివ రాలు సర్వే అనం తరం ఉద్యమ్ అనే పోర్టల్ నం దు నమోదు చేయాలన్నారు. ఇందులో నిర్దేశిత ఎంఎ స్ఎంఈల యజమా నులు నమోదు చేసుకుంటే ప్రత్యేక గుర్తింపు సంఖ్య లభిస్తుందని, ఇప్పటి దాకా అవగాహన కల్గిన యజమానులు ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నా రన్నారు. ఉద్యమ్ గుర్తింపు సంఖ్యనే అన్నింటికీ కీల కంగా మారనుందని. వాణిజ్య దుకాణాలు, పరిశ్రమలు, కార్మిక శాఖ పరిధిలో ఉన్న షాపులు.. ఇలా వేర్వేరుగా నమో దైన ఎంఎస్ఎంఇల ను ఒకే గొడుకు కిందకు తీసు కొస్తారన్నారు. పెట్టుబడి, టర్నోవర్ ఎంత.తదితర వివరాలు సర్వేలో సేక రిస్తారన్నారు నైపుణ్య శిక్షణ, నష్టాల్లో ఉంటే ప్రభుత్వం తగిన రాయితీలు, ప్రోత్సా హకాలు అందిస్తుం దన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రాధాన్య అంశాల తో కొత్త పాలసీ తీసుకొస్తోందని. ఇందులో భాగం గా మౌలిక సదుపాయాల కల్పన, ఉత్పత్తిలో పోటీతత్వం, ఆర్థిక అవసరా లు తీర్చే మార్గాలు, స్థిర త్వం కల్పించి ఉత్పత్తుల విక్రయాలకు మార్గాలు, ఎగుమతులకు ప్రోత్సాహకం. క్లస్టర్ల ఆధారంగా వసతులు కల్పించనుందన్నారు. ఉద్యమ రిజిస్ట్రేషన్ అనేది దేశంలో పనిచేస్తున్న సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు భారత ప్రభుత్వం జారీ చేసే ఎలక్ట్రానిక్ సర్టిఫికేట్ అన్నారు. ఎంఎస్ఎంఇ కేటగిరీ కింద ఉన్న సంస్థలకు ప్రత్యేకంగా లభించే ప్రోత్సాహకాల కోసం అర్హత పొందుతా రన్నారు.వివిధ ప్రభుత్వ పథకాలు పొందేం దుకు ఎం ఎస్ ఎం ఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరని ఈ పథకాలలో క్రెడిట్ లింక్డ్ క్యాపిటల్ సబ్సిడి, క్రెడిట్ గ్యారెంటీ, ప్రత్యేక రుణ పరిగణన, తక్కువ వడ్డీకే రుణాలు, వ్యాపార విస్తరణ పెట్టుబడి ప్రణాళికలకు మద్దతు, క్రెడిట్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు.

అడ్డతీగల సిడిపిఒపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

మినివర్కర్ ఉద్యోగోన్నతి కల్పించకుండా అన్యాయంగా వ్యవహరిస్తున్న అడ్డతీగల సిడిపిఒపై చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి వెంకటలక్ష్మి, కె.కృష్ణవేణి గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అడ్డతీగల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తిమ్మాపురం సెంటర్ వర్కర్ మతి చెందడంతో ఆ పోస్టు ఖాళీ అయిందన్నారు. అదే పంచాయతీ పరిధిలో డి.కిష్టవరం సెంటర్ మినీ వర్కర్కు 12 సంవత్సరాల సర్వీసు కలిగివుందన్నారు. జిఒ ప్రకారం మినీ వర్కర్కి అక్కడ ఉద్యోగోన్నతి ఇచ్చే అవకావం ఉన్నా సిడిపిఒ ఆమెకు ఉద్యోగోన్నతి ఇచ్చేది లేదని, అటువంటి జిఒలు ఎన్నో తెస్తాను అంటూ మినీ వర్కర్ పట్ల అవహేళనగా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తక్షణమే ఆ మినివర్కరికి ఉద్యోగోన్నతి ఇవ్వాలని, లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా సిడిపిఒ తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. అవసరం లేకపోయినా అంగన్‌వాడీ కార్యకర్తలను కార్యాలయానికి రప్పించుకోవడం మానుకోవాలని డిమాండ్ చేశారు.

నెట్ బాల్ పోటీలకు ఎంపికైన రేవతి తో ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్

జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - ఆత్రేయపురం

జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు మెర్లపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని రంకిరెడ్డి కళ్యాణి రేవతి ఎంపిక అయ్యింది. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగిన 68 రాష్ట్ర స్థాయి అండర్ -17 బాలికల నెట్ బాల్ పోటీల్లో జడ్‌పి పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కళ్యాణి రేవతి ఉమ్మడి తూర్పుగోదావరి టీం తరపున ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. డిసెంబర్ నెల 11 నుంచి 15 వరకు పంజాబ్ రాష్ట్రం లుధియానా లో జరగనున్న జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎపి నెట్ బాల్ జట్టుకు కళ్యాణి రేవతి ప్రాతినిధ్యం వహించనున్నదని పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.శ్రీహరి ఫిజికల్ డైరెక్టర్ ఎస్. శ్రీకాంత్ తెలిపారు .రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభతో జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన కళ్యాణి రేవతిని గ్రామ సర్పంచ్ మెర్ల రాము, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ, నాగరాజు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

ఘనంగా కార్తీక వన సమారాధనలు

పాల్గొన్న రామచంద్రపురం ఎంపిపి భవాని,ఎంపిటిసిలు సర్పంచులు

శివకోడులో జరిగిన వనసమారాధలో రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల కార్తీక వనసమారాధనలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రామచంద్రపురం : మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు గురువారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి అంబటి భవాని, తుకారాంల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన సమారాధన కార్యక్రమానికి జడ్‌పిటిసి సభ్యులు మెర్నిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా ఉసిరి చెట్టుకి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విందు భోజనాలు ఆటపాట కార్యక్రమాలతో వనశమారాధన ఆహ్లాద భరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ వన సమారాధన మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని, ఆధునిక యుగంలో నిత్యం ఒత్తిడితో కొనసాగుతున్న జీవనశైలికి కాస్త ఉపశమనం కలిగించేందుకు వన సమారాధనలు ఉపయోగపడతా యని వివరించారు. కార్యక్రమానికి విచ్చేసిన సర్పంచ్లకు, ఎంపిటిసి సభ్యులకు ఆమె అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, యనమదల సర్పంచ్ పివివి రమణ, సర్పంచ్ సంఘం నాయకులు అనిశెట్టి రామకష్ణ, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ రాంబాబు, వేగాయమ సర్పంచ్ తుకారాం, ఎంపిటిసి సభ్యులు కణితి రాంబాబు, చిక్కాల స్వామి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. **రాజోలు :** కార్తీక వన సమారాధనలో ఐక్యతకు దోహదపడతాయని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం రాజోలు మండలం శివకోడులో శివకోటి షెడ్యూల్ కులాల 17 సంఘాల సమైక్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ షెడ్యూలు కులాల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రజలలో ఐక్యతగా ఉండేందుకు వనభోజనాలు దోహదపడతాయన్నారు. వీటితో క్రీడలు, వ్యాయామం ప్రతి రోజూ చేసి ఆరోగ్యాన్ని కాపాడు కోవాల న్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ రాపాక వరప్రసాద రావు, శివకోటి షెడ్యూల్ కులాల 17 సంఘాల సమైక్య సం ఘం సభ్యులు, శివకోటి సర్పంచ్ నక్కా రామారావు, రాజోలు వైస్ ఎంపిపి పొలమురి శ్యాంబాబు, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపిటిసి సభ్యులు ఉంద్రు సూర్యారావు, బొడ్డు కృష్ణా రావు, కోన ఆనందరాజు, జి.పెదకాపు, పినిశెట్టి బుజ్జి, సరెళ్ల విజయ్, తెన్నేటి కిషోర్,మట్టా సురేష్,బత్తుల మురళీకృష్ణ, చింత వరప్రసాద్, రావి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: మండలంలోని కోరుమిల్లిలో రాజరాజేశ్వరీ సమేత సోమేశ్వర స్వామి ఆలయం వద్ద గురువార కార్తీక వనసమారాధన జరిగింది . ఈ సందర్భంగా ఆలయం వద్ద యాత్రికులు ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం ప్రారంభించారు. కొన్నేళ్లుగా ఆలయం వద్ద కార్తీక మాసంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, సుంకర బుజ్జి, కాకులపాటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

ప్రజాశక్తి - ఆలమూరు

కార్తీక బహుళ త్రయోదశి సందర్భంగా ఆది వైద్యుడు ధన్వంతరి స్వామి జయంతి చింతలూరు స్వామి ఆలయంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. యాత్రికులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

I, JAGADEESWARA RAO KADARI, S/o. VENKATRAO, age 39 yrs R/o D.No. 6-121, karakuduru (v), Pedapudi (M), Kakinada Dist, A.P . I submit that I did Secondary School Education (10th class) in that certificate my father name was wrongly mentioned as VENAKTARAO in the place of VENKATRAO. I do here by declare and confirm that originally my father name is KADARI VENKATRAO as per my father Aadhar card Aadhar no (2199 1084 5099) so the concerned authorities consider my Affidavit and allowed my father name as KADARI VENKATRAO. As per Affidavit dated 19.11.24

కక్ష సాధింపులపై మత్స్యకారుల ఆవేదన

ఆందోళన చేస్తున్న గెద్దనపల్లికి మత్స్యకార కుటుంబాలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలో మత్స్యకార గ్రామాల్లో పార్టీల రాజకీయం రగులుతోంది. గత ఎన్నికలలో తాము గతంలో అప్పటి అధికార పార్టీకి మద్దతుగా పనిచేశామని, తమ గ్రామానికే చెందిన ప్రస్తుత అధికార పార్టీ నాయకులు కొంతమంది తమ కుటుంబాలపై కక్ష సాధింపులకు పాల్పడి తమను వేధిస్తున్నారని గెద్దనపల్లి గ్రామ మత్సకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం సముద్ర తీరంలోని పర్రలో వేటకు వెళ్లగా తమపై దాడిచేసి తమ వలలను, పడవలను ధ్వంసం చేయగా, దీనిపై తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పోలీసులు కేసునమోదు చేయలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రస్తుత అధికార పార్టీకి ఓటు వేయలేదనే కక్షతో తమ భర్తలను వేటకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, తరతరాలుగా తామ కుటుంబాలు గచ్చకాయలపోర సమీపంలోని సముద్ర తీరం పర్రలో చేపలను వేటాడుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే ఇప్పుడు అక్కడ చేపల వేటకు వెళ్లిన తమ వారిపై దాడిచేసి వలలను, పడవలను ధ్వంసం చేశారని, గత పదిహేను రోజులుగా తమ ఇంటిలోని మగవారు వేటకు వెళ్లకపోవడంతో వారం రోజులుగా ఇంటిలోని వారందరూ పస్తులు ఉంటున్నామని మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. గురువారం పర్రలో చేపలను వేటాడుతుండగా టిడిపికి చెందిన కొందరి ప్రోద్భలంతో పోలీసులు అక్కడికి వచ్చారని, దీనితో తమ మగవారు భయభ్రాంతులకు గురై పడవలను, వలలను వదిలిపెట్టి వచ్చేసారని మహిళలు రోధిస్తూ మీడియాకు మొరపెట్టుకున్నారు.

ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

కొద్దరోజులక్రితం తమపై అధికార పార్టీకి చెందిన వ్యక్తులు దాడిచేయగా, తాము పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు పట్టించుకోలేదని, ఇప్పుడు తమను భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకూ సమంజసం అంటూ మత్సకారులు నిలదీస్తున్నారు. గతంలో ఆయిల్ కంపెనీల పరిహారం రెండుసార్లు గ్రామంలోని అందరికీ పంచామని, కానీ ఇప్పుడు రాబోయే పరిహారం తమకే ఇవ్వాలంటూ, లేకపోతే వేటకు వెళ్లకుండా, గ్రామంలోనే జీవించకుండా చేస్తామని అధికార పార్టీకి చెందిన తమగ్రామ మత్సకార నాయకులు వేధిస్తున్నారంటూ మత్సకార మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. తమకు రాజకీయాలతో సంబంధం లేదని తాము రాజకీయాల గురించి ఎక్కడా ప్రస్తావన తేలేదని, అయినా తమ గ్రామానికే చెందిన ఫొతాబత్తుల నారాయణరావు, మల్లాడి శ్రీను, అంగాని ఆంజనేయులు,పట్టా లక్ష్మణ్, చింతా లోవరాజు, అంగాని ప్రసాద్, అంగాని జాన్ బాబు, చింతా రాంబాబు తదితర టిడిపి మద్దతుదారులు తమపై కక్షకట్టి తమకు జీవనాధారం లేకుండా చేస్తున్నారని వాపోయారు. తమకు న్యాయం చెయ్యాలంటూ గెద్దనపల్లి మత్సకారులు విజ్ఞప్తిచేస్తున్నారు.

CHANGE OF NAME AND DATE OF BIRTH

I, NO.2620253A RANK LNK NAME BOKAM SRINIVASA RAO, Village - Yellamilli Post - Nayakampalli, State - Andhra Pradesh District. Kakinada Pin - 533 437, Declare that my mother have change her name from BOKAM CHELLAYAMA To BOKAM CHELLAYAMMA and her date of birth 04.03.1964 To 01.01. 1971 Due to wrong name and date of birth recorded in my army service record.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 1861/2023
A.S.S.R. No. 9328/2023

Between:
1. Gudala Dyva Krupa Vathasalyam
2. Nelapudi Sundararao
...Petitioners/ Appellants
AND
Kummaripurugu Manasa and Others
...Respondents

1st Respondent:
Kummaripurugu Manasa, D/o. Venkata Ramanarao, W/o. Jagan Venkatesh, Hindu, aged ..... years, House wife, R/o. Flat No. C/304, Dream House Apartments, C.D.C. Land mark behind RTO Office, Chikhali Pradhikarr, Purna Nagar, Puna City, Maharastra State, Presently residing at C/o. Kummaripurugu Venkata Ramanrao, Door No. 32-1/39, K.V.R.Swami Road, Rajahmundry.

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-12-2024 సంగిరం తేదీ ఉదయం 10.30 నిగిలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కె.హనుమంతరావు**
26-11-2024 అడ్వకేట్, రాజమండ్రి

రోడ్డు భద్రతపై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - మామిడికుదురు

సేవ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మొగలికుదురు చైతన్య స్కూల్ విద్యార్థులు గురువారం రోడ్డు భద్రతపై ర్యాలీ నిర్వహించారు. నగరం ఎస్ఐ చైతన్య కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు 'నిబంధనలు పాటించండి' 'ప్రమాదాలు నివారించండి' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సూదాలక్ష్మి, ఎఎస్ ఐ కృష్ణ, ఎజి ఎం.పార్థసారథి, ఆర్ఐ రాజకుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సిఐ దొరరాజు

మండపేట: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని మండపేట రూరల్‌-సిఐ పి.దొరరాజు అన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ భారతదేశాన్ని సేఫ్ ఇండియగా మార్చాలనే సంకల్పంతో మండలంలోని తాపేశ్వరంలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ పాల్గొన్నారు. ఈ ర్యాలీని దొరరాజు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, రాయవరం ఎస్ఐ బుచ్చిబాబు, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చేరిన నాయకులతో జనసేన నేత శ్రీనివాస్

జనసేనలో వైసిపి నేతల చేరిక

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంకకు చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు, జనసేన నేత నాగిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సమక్షంలో నాయకులు, కార్యకర్తలు వైసిపికి రాజీనామా చేసి గురువారం జనసేనలో చేరారు. ఈ సందర్భంగా జనసేన నేత శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నుంచి జనసేనలోకి భారీ చేరికలతో ఆ పార్టీ త్వరలోనే ఖాళీ కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు అడబాల వీర్రాజు, అడబాల మాచరయ్య, తమ్మన ఏసు, పామర్తి పేరయ్య, అడబాల శ్రీనివాసు, నాగిరెడ్డి శ్రీనివాస్, అడబాల సూర్యనారాయణ, తిర్నాతి శ్రీనివాస్, మద్దిరెడ్డి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

వివిధ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో మాచవరం-4 సచివాలయ పరిధి కుమ్మర్ల వీధిలో గురువారం వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధులపై సర్వే నిర్వహించి 18 సంవత్సరముల పైబడిన వారందరికి మందులు అందజేశామని సిహెచ్‌ఒ బి.అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి/ సిహెచ్‌ఓ సూర్యకుమారి, ఎంపిహెచ్ ఎవి.మురళీకృష్ణ, ఎఎన్ఎమ్ అర్జమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మాచవరం లో వైద్య పరీక్షలు పై అవగాహన కల్పిస్తున్న సిహెచ్‌ఒ

ఆదిత్యలో 'ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్'పై సెమినార్

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువు నందుకార్పొరేట్ అకడమిక్ ట్రయినర్, సైక్రియాలజిస్ట్ డాక్టర్ మాకిన సతీష్‌తో తల్లిదండ్రులకు, విద్యార్థులకు మూడు రోజులుగా ఆర్ట్ అఫ్ పేరెంటింగ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో సతీష్ పలు విషయాలను తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. గురువారం ముగింపు సభ జరిగింది. అనంతరం ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడి కి, మరియు డైరెక్టర్ ఎన్. .శతిరెడ్డి కి, ఆదిత్య విద్యాసంస్థల అకాడమిక్ కోఆర్డినేటర్ వి .రాజేష్‌కు, సతీష్‌కు తల్లి దండ్రులందరు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి కామనగరువు బ్రాంచ్ ప్రిన్సిపల్ రామ ప్రసాద్ అధ్యక్షతన వహించారు. వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ సుధ , గొల్లగూడెం బ్రాంచ్ ప్రిన్సిపల్ లక్ష్మి దేవి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి గణితావధాని సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

తొలకరి పంటను పూర్తిగా ఆరబెట్టుకున్న రైతులు వీలైనంత త్వరగా మిల్లులకు తరలించాలని కె. గంగవరం మండల వ్యవసాయ అధికారి బలుసు రవి రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన రైతులతో మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లోని ధాన్యాన్ని వేగంగా తరలించాలన్నారు. ధాన్యం తడకుండా పూర్తిగా ఎండు గడ్డి బరకాలతో కప్పి, ఈదురుగాలను బరకాలు ఎగిరిపోకుండా బరువులు ఉంచుకోవాలన్నారు.

In the Court of the Principal Senior Civil Judge at Rajamahendravaram
Creditor I.P. No. 40/2024

Between:
Medapathi Veera Venkata Satyanarayana Reddy
...Petitioner
AND
Potula Veera Venkata Srinivas Kumar and Others
...Respondents

To:
Respondents:
1) Potula Veera Venkata Srinivas, S/o. P.Jaganadha Rao, Hindu, aged 54 years, Occ: Teacher, D.No. 24-11-6/2, Weavers Colony, Racharla vari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
2) Potula Ravi Sai Akhil, S/o. Potula Veera Venkata Srinivas Kumar, Hindu, aged 25 years, Occ: Private Employee, D.No. 24-11-6/2, Weavers Colony, Racharlavari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
3) Potula Sai Dheeraj @ Dheeraj, S/o. Potula Veera Venkata Srinivas Kumar, Hindu, aged 24 years, Private Employee, D.No. 24-11-6/2, Weavers Colony, Racharlavari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
4) Thamma Veera Venkata Lokesh, S/o. T.Veera Venkateswara Rao, aged 28 years, Occ: Business, R/o. D.No. 58-24-12, Sanjeeva Nagar, Rajamahendravaram, E.G.Dist.,

పై నెంబరు I.P. పిటిషన్‌లో 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేసి 1 to 3 రెస్పాండెంట్స్ 4వ రెస్పాండెంటు పేరున ది. 25-7-2024వ తేదీన రాజమహేంద్రవరం సబ్ రిజిస్ట్రారులో రిజిష్ట్రీ కాబడిన దస్తావేజు నెం. 19950/2024 ను రద్దుచేయమని కోరుతూ మరియు ఇతర పరిహారము నిమిత్తం పై కోర్టు వారి ఎదుట పై నెంబరు I.P. పిటిషన్‌ను పిటిషనరు దాఖలు చేసియున్నారు. పై నెంబరు I.P. **ది. 13-12-2024 సంగిరం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గంగి 10.30 నిగిలకు** స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

East Godavari District, Rajamahendravaram Sub Registrar Office, Rajamahendravaram, Rajamahendravaram Urban Mandal, Rajamahendravaram Municipal Corporation Area, Revenue Ward No. 12, Weavers Colony, Survey No. 95/1, L.P. No. 22/48, on the name of "Duvvuri Chenetha Parisramika Nagar" layout, Plot No. 269, Extent of 133.33 square yards, House No. 24-11-6/2, bearing Assessment No. 10640191371, G+1 RCC building is situated within the following boundaries.

EAST: 40.0 feet Yarra Bhasavaraju's Plot No. 270 property. **WEST:** 40.0 feet Plot No. 268 site. **NORTH:** 30.0 feet Plot No. 249 site. **SOUTH:** 30.0 feet plan road.

Property situated within the above boundaries with all kinds of easementary rights etc.,

మేడపాటి రామారెడ్డి, అడ్వకేట్
డోర్ నెం. 23-7-7/1, దుగ్గిరాలవారి వీధి
కాకినాడ, సెల్: 90594 29999

In the Court of the IV Addl. District Judge, Kakinada
E.P. 6/2023 in O.S. 121/2016

Between:
Tetali Veera Raghava Reddy
...Decree Holder/ Plaintiff
AND
1) Doddigarla Vijaya Kumar (died) & Others
...Judgement Debtors/ Defendants
2) Doddigarla Sarojini Hema Latha

JDr's 3 to 5:
3) Doddigarla Santhi Seela, W/o. (late) Vijay Kumar, aged 48 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.
4) Doddigarla Christina Saroj, D/o. (late) Vijay Kumar, aged 22 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.
5) Doddigarla Veronika, D/o. (late) Vijay Kumar, aged 20 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.

పై నెంబరు అమలు గ్రంథంలో JDrs 3 టు 5 అయిన మీకు శ్రీ కోర్టు వారు కోర్టు ద్వారా, పోస్టల్ ద్వారా Or 21, Rule 66 నోటీసులు అమలు నిమిత్తం పంపించినప్ప టికి మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై నెంబరు గల అమలు గ్రంథము **ది. 02-12-2024వ తేదీన వాయిదా అయి వున్నది. కావున ఆరోజు ఉదయం గంగి 10.30 నిగిలకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై నెంబరు గల అమలు గ్రంధము మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

డాగి మేడపాటి ధర్మారెడ్డి, Ph.D in Law
అడ్వకేట్, డో.నెం. 64-2-2
ధనలక్ష్మి నిలయం,
వాటర్ ట్యాంక్ మెయిన్ గేటు ఎదురుగా
ప్రతాప్ నగర్, కాకినాడ
సెల్: 8099505050